# డిగ్రీ కళాశాలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు




**పత్తికొండ, సెప్టెంబరు 11,ప్రభాతవార్త :** పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. డిగ్రీ విద్యార్థులకు మద్యాహ్న భోజనం సమయంలో వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని అయితే కమిటీ వచ్చినప్పుడు మాత్రం అన్ని వసతులు ఉన్నట్లు డిగ్రీ కళాశాల నాయక బృందానికి చూపించారన్నారు. కాలేజీ మాత్రం ఎక్కడా కూడా అభివృద్ధి వైపు వెళ్లలేదని వాపోయారు. అధ్యాపకులు కూడా సక్రమంగా విద్యార్థులకు సరైన విద్యను బోధించలేకపోతున్నారన్నారు. పర్యవేక్షించాల్సిన పర్యవేక్షణ అధికారులు కూడా కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ కళాశాల భవనాలు చూసి స్థానిక అధికారులు కళాశాల బాగా అభివృద్ధి చెందిందని చెబుతున్నారు తప్ప లోపల సౌకర్యాలు చూడడం లేదన్నారు. మేడి పండు చూడు మేలిమైఉండే పొట్టవిప్పి చూడు పురుగులుండు అన్న చందంగా కళాశాల నడుస్తుందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తక్షణమే కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు చొరవ చూపాలని అధికారులను విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# డ్రైవర్లకు న్యాయం చేయాలి..



**పత్తికొండ, సెప్టెంబరు 11,ప్రభాతవార్త :** డ్రైవర్లకు న్యాయం చేయాలని డ్రైవర్ల సంఘం నాయకులు వెంకటేశ్వర్లురెడ్డి, శ్రీరాములు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రైవేటు వాహనాలను ఎలక్షన్ డ్యూటీ కోసం డివిజన్ డ్రైవర్ల వాహనాల బిల్లులు చెల్లించకుండ అధికారులు చేతులెత్తేశారన్నారు. డ్రైవర్లకు పెండింగ్‌లో ఉన్న అలవెన్స్ జీప్ బాడుగలు ఇవ్వాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# జీవో 85కు వ్యతిరేకంగా వైద్యుల నిరసన



**కొలిమిగుండ్ల, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని సీహెచ్‌సీ కేంద్రంలో వైద్యులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యులకు పీజీ కోటాలో అన్యాయం చేసే విధంగా ఉన్న జీవో నంబర్ 85కు నిరసనగా నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ మేరకు సీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ హరిచరణ్ రెడ్డి, డాక్టర్ నాగజ్యోతిలు రాష్ట్ర వైద్యుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు వారు నిరసన కార్యక్రమం చేపట్టారు. పీజీ కోటాలో 30శాతం వైద్యుల కోటాను 15శాతానికి తగ్గించడం సరికాదని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# వరద భాదితులకు పడకొండువేలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్11, ప్రభాతవార్త**



శ్రీశైలంప్రాజెక్టు కాలనీ సుండిపెంట గ్రామ నివాసి అయిన షెక్ భాషా అమ్రాన్ బ్యాటరి డీలర్, ద్విచక్రవాహన మెకానిక్ విజయవాడ వరద భాదితులకు తన వంతు సహయంగా బుదువారంనాడు పదకొండువేల నూట పదహరు రూపాయలను విరాళంను అందజేసి తన దాతృత్వంను చాటుకున్నాడు. సుండిపెంట 22 వ బూత్‌కు చెందిన తేదేపా నాయకులు విరాళంకు వెళ్లినప్పుడు ఈ విరాళంను అందజేసి మానవత్వంను చాటకున్నారు.

# శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టంబర్11, ప్రభాతవార్త**

శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)బుదువారంనాడు శ్రీ మారుతీ వెంకటేశ్వర భజన మండలి, గోనేగండ్ల, కర్నూలు జిల్లా వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర వినాయక, కరుణించరా శివా, పాతళగంగమ్మ, ఎవరికి ఎవరయ్య ఈశ్వరా, ఈశా మహేశా, మొదలైన భక్తి గీతాలను, భజనకీర్తనలను కె.నగేష్, రామకృష్ణ, పెద్దయ్య, సంజప్ప, నాగేశ్వరప్ప, రాజమోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, బీరప్ప, లోకేశ్వరరెడ్డి, ఈశ్వర్ తదితరులు ఆలాపించారు. ఈ కార్యక్రమానికి హార్మనియం సహకారాన్ని మహేశ్వరరెడ్డి, తబలా సహకారాన్ని బి.వి.కుమార్ నాయుడు అందించారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# పౌష్టికాహారంతోనే రక్తహీనత దూరం



**కొత్తపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్తః** పౌష్టికాహారంతోనే రక్తహీనత దూరం అవుతుందని అంగన్‌వాడీ సెంటర్లలో లభించే పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఎంపీపీ కుసుమలత, జడ్పీటిసి సోమల సుధాకర్‌రెడ్డి, ఎంపీడీఓ దాసరి మేరి, ఐసిడిఎస్ ఏసిడిపిఓ మంగవల్లి, డిటి పెద్దన్నలు అన్నారు. బుధవారం కొత్తపల్లి మండల కేంద్రంలోని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో పోషణ మహావేడుకలు ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా పౌష్టికాహార స్టాల్‌లో ఉన్న చిరుధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలు అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారంను పలువురు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న మహిళలు చిరుధాన్యాలతో రకాలుగా వంటలు చేసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. పౌష్టికాహారం తీసుకోవడంతో చాల మంది రక్తహీనత లేకుండా జీవించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గర్భవతులు, బాలింతలు, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అదేవిధంగా 0 నుంచి 6 సంవత్సరాల పిల్లలు పౌష్టికాహార లోపం బారీనపడకుండా చూసుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పిల్లలు సరైన సమయంలో బరువు, ఎత్తు పెరిగి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈకార్యక్రమానికి సూపర్‌వైజర్లు ఆశీర్వాదమ్మ, వైద్యాధికారులు మహమ్మద్ బేగ్, జబిర్, అంగన్‌వాడీ సిబ్బంది హరిత, మరియమ్మ, రమణమ్మ, విజయమ్మ, సునీత, నాగమణి, ప్రభావతి, పలుశాఖల అధికారులు అంగన్‌వాడీ సిబ్బంది, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# టంగుటూరు పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి రూ.50వేలు విరాళం



**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని కోవెలకుంట్ల మండలం వల్లంపాడు గ్రామానికి చెందిన కీ.శే.బూజాటి పురుషోత్తంరెడ్డి జ్ఞాపకార్థం ఆయన భార్య బాలచంద్రమ్మ వారి కుటుంబ సభ్యులు టంగుటూరు శ్రీ పెద్దమ్మ తల్లి మీద ఉన్న భక్తితో నిత్యాన్నదాన భవన నిర్మాణానికి తమ వంతు విరాళంగా రూ.50వేలు నగదును బుధవారం ఆలయ కమిటీ సభ్యులు రామగంగిరెడ్డికి అందజేశారు. అనంతరం దాత కుటుంబ సభ్యులచే పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలను ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహింపజేశారు. శ్రీ పెద్దమ్మ తల్లి నిత్యాన్నదాన భవన నిర్మాణానికి తమ వంతు విరాళం అందజేసిన దాత కుటుంబ సభ్యులకు శ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అలాగే కమిటీ తరుపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# జ్వాలా వీరభద్రస్వామికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్11, ప్రభాతవార్త**



లోక కల్యాణం కొసం శ్రీశైలందేవస్థానంలో బుదువారంనాడు సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి)విశేష పూజలను నిర్వహించబడ్డాయి. ఆలయ ప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికాగుండంలోని శుద్దజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అబిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

# పాత్రికేయుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తా

**– ఏపీయూడబ్ల్యూజే నాయకులతో రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**



**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలను పరిష్కారమయ్యేలా చూస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల మండలాల నుంచి పలువురు ఏపీయూడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ మేరకు మంత్రి క్యాంప్ కార్యాలయం నందు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తమకు సంబంధించిన అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఇందులో భాగంగానే జర్నలిస్టులకు అక్రిడేషన్‌లతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతిఒక్కరికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. అలాగే చిన్న పత్రికలకు గత ప్రభుత్వ హయాంలో అక్రిడేషన్ విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని ఎన్నికల్లో సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు నిబంధలను సడలించి ప్రతిఒక్కరికి అక్రిడేషన్లు ఇవ్వాలని కోరారు. అలాగే బనగానపల్లె నియోజకవర్గ కేంద్రం కావడంతో ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని కేటాయించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 60శాతం ఫీజు రాయతీ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే జర్నలిస్టుల సమస్యలు సవధానంగా విన్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి వినతిపత్రంలో చేసిన అభ్యర్థన మేరకు సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

**జర్నలిస్ట్‌లకు నా వంతు సహకారం అందజేస్తా**

**– బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి :**

నిరంతరం ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తూ అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధుల్లా పనిచేస్తూ ఎలాంటి జీతభత్యాలు లేకుండా సేవలు అందిస్తున్న జర్నలిస్ట్‌లకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం బనగానపల్లె నియోజకవర్గస్థాయి ఏపీయూడబ్ల్యూజే నాయకులు బీసీ రాజారెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అలాగే పాత్రికేయుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్ట్‌ల్లో తనకెంతో మంది సన్నిహితులు ఉన్నారని వారి సమస్యలు తనకు తెలుసునని కేవలం ప్రభుత్వపరంగానే కాకుండా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కొరకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు మదార్ సాహెబ్(99టీవీ), మండల అధ్యక్షులు సయ్యద్(బిగ్‌టీవీ), ప్రధాన కార్యదర్శి గుండం హరికృష్ణారెడ్డి(విశాలాంధ్ర), గౌరవాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ ఉప్పు రాజశేఖర్(గ్రామీణ వార్త ఎడిటర్), సాత్రి మధు(వార్త), జి.వి.సుబ్బయ్య(వార్త), నాగేంద్ర ప్రసాద్(మెట్రో ఈవినింగ్), కిరణ్(ఎక్స్‌ప్రెస్), చెంద్రాయుడు(బీఆర్‌కే న్యూస్), హాజీ బాషా, సుభాష్, నవీన్ కుమార్, శివరాముడు, పెద్దరాజు, శివ, రాజేష్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఏ బుడ్డా అభిమానాని చాటుకున్న నిరుద్యోగ యువకుడు ఫరిద్

**ఆత్మకూరు, సెప్టెంబర్11, ప్రభాతవార్త:**




రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు మ్యానిపెస్టోలో అమలు చేసిన సంక్షేమ పథకాలు అమలు అవుతున్న నేపధ్యంలో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అభిమానంను చాటుకునే విదంగా నిరుద్యోగ యువకుడు షేక్.ఫరిద్ తన అభిమానంను చాటుకోవడంతో పలువురు టిడిపి నాయకులు హర్శం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేసే వివిద సంక్షేమ పథకాల బోర్డులను ఏర్పాటు చేశారు. శ్రీశైలం నియోజకర్గంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలకు అండగా నిలచి ఎన్నలేని అభిమానంను చాటుకుంటున్న ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అభిమానిగా ఉంటూ నిరుద్యోగ యువకుడు ఏర్పాటు చేసిన ప్రత్యేక బొర్డులపై పలువురు హర్శం వ్యక్తం చేస్తున్నారు.

# అటవీశాఖ అమరుల త్యాగాలు మరవలేనివి

**: డిప్యూటి డైరెక్టర్ సాయిబాబ**





**ఆత్మకూరు, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో ఉంటూ పర్యావరణం వన్యప్రానుల సంరక్షణ చేస్తూ అడవుల సంపదను కాపాడుతూ స్మగ్లరుల చేతులో ప్రాణాలు విడచిన అమరుల త్యాగాలు మరవలేనివి అని ఆత్మకూరు వన్యప్రాని విభాగం డిపూ్యటి డైరెక్టర్ సాయిబాబ తెలిపారు. బుదవారం పట్టణంలోని డిప్యూటి కార్యాలయంలో అమరులైన అటవీ ఉద్యోగుల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాలర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటి డైరెక్టర్ మాట్లాడుతూ అటవీశాఖలో ఉద్యోగాలు నిర్వహించడం అంటే ప్రాణంతో సహసం చేసిన్నట్లు అని గుర్తు చేశారు. ఒకవైపు అటవీ స్మగ్గర్లు మరో వైపు మన్యప్రానుల స్మగ్గర్లతో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందని గుర్తు చేశారు. విధి నిర్వహణలో ఉండి ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఎంతో సహాయం అందించే విదంగా ముందుంటుందని అన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు వన్యప్రాని విభాగంలో రైంజర్ రామయ్య మృతిపట్ల స్మరించుకుంటు సంతాపం తెలియజేశారు. అటవీశాఖలో జరిగే సమస్యలను క్రింది స్థాయి సిబ్బంది ఉన్నత స్థాయి సిబ్బందికి తీసుకోని రావాలని తెలిపారు. ఎంతో మంది ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను నేటి అటవీశాఖ ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోని విధి నిర్వహణలో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు రేంజర్ పట్టాబి, సుభాష్‌రెడ్డి, ఎఫ్ఎస్‌ఓలు జ్యోతిస్వరూప్, అనిల్‌కుమార్, ఏబిఓ రాంబాబు, పీరా, సూపరిడెంట్ దివాకర్, అటవీశాఖ ప్రొటెక్షన్ వాచ్చర్లు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**అమరుల త్యాగాలను స్మరించుకుంటూ సేవా కార్యక్రమాలు..**

అటవీశాఖ అమరుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర డిప్యూటి రేంజర్ ఆపిసర్స్, ఫారెస్టు సెక్షన ఆపిసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని రాష్ట్ర ఎపి డిఎఫ్ఏ ఆర్గనైజింగ్ సెక్రటరి ఈడిగా వెంకటరమణగౌడ్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో గర్భవతులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు, పంపిణి చేసి మండల పరిధిలోని ఎస్సార్‌బిసి కాలనీలో మానవత వృద్దాశ్రమంలో ఆత్మకూరు కోర్టు అసిస్టేంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. రాజేంద్రబాబు ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొటెక్షన్ వాచ్చర్లు విజయ్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొలిమిగుండ్ల మండలంలో పంట నమోదు



**కొలిమిగుండ్ల, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 5300 ఎకరాల పంట నమోదు చేసినట్లు మండల వ్యవసాయాధికారి భూమా జ్యోతి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మొత్తం 5414 ఎకరాల్లో ఖరీఫ్ సీజనలో రైతులు పంటలు సాగుచేశారని ఇందులో 5300 ఎకరాలు ఆన్‌లైన్ చేశామని తెలిపారు. మిగిలిన రైతులు కూడా సాగు చేసుకుంటున్న పంటలను ఆన్‌లైన్‌లో పంట నమోదు చేసుకోవాలని రైతులకు ఆమె తెలియజేశారు.

# విఘ్నేశ్వరుడికి దూర్వాయుగ్మ పూజ చేస్తే విద్యాబుద్దులు, జ్ఞానం సిద్దిస్తుంది



**కర్నూలు విద్య సెప్టెంబర్ 11, ప్రభాతవార్తః** శ్రీఆభయాజంనేయస్వామి ప్రఖండలోని శ్రీసద్గురు త్యాగరాజ సీతరామాలయంలో విజ్ఞాన వికాస్ బాల సంస్కార కేంద్రంల 50 మంది బాల బాలికలతో విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి జిల్లా కో కన్వీనర్ పావని ఆధ్వర్యంలో ఆలయంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహం ముందు బుధవారం వరసిద్ది వినాయక స్వామి వారికి విశేషంగా, స్వామివారికి అత్యంత ప్రీతికరమైన 108 అష్టోత్తర దూర్వాయుగ్మ పూజ నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ముఖ్యంగా దూర్వాయుగ్మ పూజ చేస్తే విద్యా బుద్దులతో పాటు జ్ఞానం లభిస్తుందని తెలిపారు. పిల్లలందరు భక్తి శ్రద్దలతో దూర్వయుగ్మ పూజా చేశారు. అనంతరం నైవేద్యంగా ఉంచిన కుడుములను పిల్లలందరికి ప్రసాదంగా ఇవ్వడం జరిగింది.

# వరద బాధితులకు విరాళాలు సేకరణ



**పెద్దకడుబూరు, సెప్టెంబరు 11,ప్రభాతవార్త**

భారీ వర్షాలకు విజయవాడ ముంపు ప్రాంతాల వరద బాధితులకు టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న ఆధ్వర్యంలో టిడిపి నాయకులు బసలదొడ్డి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ విరాళలు సేకరించారు. అలాగే కంబదహాల్, హెచ్ మురవణి, చిన్నతుంబళం గ్రామాల్లో టిడిపి ముఖ్య నాయకులు వరద బాధితుల కోసం విరాళాలు సేకరించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాలకు సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వరద బాధితులకు అండగా నిలబడ్డారన్నారు. వరదల వల్ల ఏ ఒక్కరు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో తమకు చేతనైన సహాయం చేసి వరద బాధితులకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మునెప్ప, నరసప్ప, నరసింహులు, చంద్ర, నరసయ్య, చంటి, ఉరుకుంద, చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్న సాటి మనిషిని ఆదుకుందాం..!

**– టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి**



**పెద్దకడుబూరు, సెప్టెంబరు 11,ప్రభాతవార్త**

వరదలు ముంచెత్తి కష్టకాలంలో ఉన్న సాటి మనుషులను మానవతా దృక్పథంతో అండగా నిలబడి ఆదుకుందామని టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి కోరారు. బుధవారం తన నివాసంలో వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలతో మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వానికి అండగా నిలవడానికి తమకు తోచినంత విరాళాలను ప్రజల నుంచి సేకరించాలని తెదేపా గ్రామ నాయకులు, కార్యకర్తలు, నందమూరి తారక రామారావు, బాలకృష్ణ అభిమానులు, జనసేన, బిజెపి నాయకులు పాల్గొని వరద బాధల్లో ఉన్న సాటి మనుషలకు మంత్రాలయం నియోజకవర్గం తరుపున కూడా అండగా ఉంటామని చాటిచెబుదామని మండల, గ్రామ తెలుగు తమ్ముళ్లకు ప్రతిఒక్కరికి తెలియజేశారు. సాటి మనిషికి సహాయం చేయడంలో మన మండలం రాష్ట్రంలో ముందుండాలని వారికి మనమిచ్చే చేయూత ఆదర్శంగా నిలవాలని గ్రామప్రజలను కోరారు. వరద సహాయంపై ఎవరు నిర్లక్ష్యం చేయకుండ ముందుకెళ్లాలన్నారు. టిడిపి కార్యకర్తలు పార్టీ కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, మీసేవ ఆంజనేయులు, ప్రతాప్ రెడ్డి, సత్యన్న, వీరేష్‌గౌడ్, ఎంజి నరసన్న, తలారి అంజి, ఈరన్న, డీలర్ ఆదాము, డీలర్ ఇమ్మానీయేలు, డీలర్ ఆశన్న, రంగన్న, ముక్కన్న, కమ్మగిరి, లక్ష్మన్న, డోల్ రామాంజనేయులు, డీలర్ నరసింహులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదు తప్పనిసరి



**పాములపాడు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్తః** మండలంలోని అయా గ్రామాల్లో ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన పంటలను రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి ఫణిశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో పంటనమోదు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15లోగా ప్రతిరైతు ఈకెవైసీ చేయించుకోవాలని సూచించారు. లేనిపక్షంలో రాయితీ పథకాలు వర్తించవని పేర్కొన్నారు. పంటనమోదుతో విత్తనాలు, పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, పంట మద్దతు ధర, గ్రామీణ విత్తన పథకం వంటి పథకాలు రైతులు వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు.

# ఉమామహేశ్వరాలయ ప్రాంగణంలో సర్పం

**–భయాందోళనకు గురైన భక్తులు**



**కొత్తపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్తః** సంగమేశ్వరంలోని ఎగువ పుష్కరఘాట్ వద్ద ఉన్న ఉమామహేశ్వరాలయ ప్రాంగణంలో బుధవారం సర్పం హల్‌చల్ చేసింది. ఎగువ నుంచి కృష్ణానదిలో వరద ఉధృతి ఎక్కువ అవడంతో నీటి వెంట ఈ నాగుపాము వచ్చిందని అక్కడున్న భక్తులు చెబుతున్నారు. దీంతో అక్కడున్న భక్తులు, స్వాములు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు. కొద్దిసేపటి తర్వాత ఆ నాగుపాము అక్కడి నుంచి వెళ్లిపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.

# అంగాంగ వైభవముగా వినాయక నిమజ్జనము

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 11,ప్రభాతవార్త**



పట్టనంలో వినాయక నిమజ్జన కార్యక్రమము అంగాంగ వైభవముగా నిర్వహించారు. ఈనెల 7వ తేదిన పట్టణంలోని అని న్న వీదులో విగ్రహాలను ప్రతిష్టించారు. 5 రోజుల పాటు పూజలు అందుకున్న బొజ్జగణపయ్యను బుదవారము సాయంత్రముబు నిమజ్జనమునకు తలరించారు. డప్పులు వాయిద్యాలు, నృత్యాలు , డిజె బంగరీ సౌండులతో వినాయక నిమజ్జనకార్యక్రము సాగింది. ఈ నిమజ్న కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ హనుమంతు నాయక నేతృత్వంలో యస్ఐ మల్లికార్జునరెడ్డి బారీ బందోబస్తు ఏర్నాటు చేయించారు. అనంతరము కుందూనదిలో విగ్రహాలను నిమజ్జనము చేశారు.

# హెడ్‌రెగ్యులేటర్ వద్ద ఘర్షణలకు ఆజ్యం పోస్తున్న.. చేపల వేట

**: ప్రతి యేటా ఇదే తంతే.. నిద్రావస్థలో అధికారులు**

**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 11, ప్రభాతవార్త**

జూపాడుబంగ్లా మండలంలోని పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ వద్ద చేపల వేట ఘర్షణలకు ఆజ్యం పోసు_ంది. హెడ్‌రెగ్యులేటర్ సమీపంలో చూట్టూ వంద మీటర్ల దూరం వరకు చేపల వేట నిషేదం. హెడ్‌రెగ్యులేటర్ గేట్ల వద్ద గాలాలు, గుత్తి వలలు, జాలీ వలలు గేట్ల సమీపంలో కట్టి మత్స్యకారులు చేపలు పడుతున్నారు. గేట్ల వద్ద ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని చేపలు పట్టాల్సిన పరిస్థితి. పోతులపాడు, చాబోలు, తుమ్మలూరు గ్రామాలకు చెందిన మత్స్యకారులు ఈ హెడ్‌రెగ్యులేటర్ వద్ద చేపలు పడుతున్నారు. గతంలో ఈ చేపల వేట విషయంలో పై మూడు గ్రామాలకు చెందిన జాలర్ల గోడువలు పడుతుండడంతో పోలీసులు వారి సమస్యను సామరస్యంగా పరిష్కరించారు. 10 రోజులు చాబోలు గ్రామస్థులు, 7 రోజులు పోతులపాడు గ్రామస్థులు,13 రోజులు తుమ్మలూరు గ్రామస్థులు హెడ్‌రెగ్యులేటర్ వద్ద చేపల పట్టే విధంగా పోలీసులు పంచాయితీ చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా బుధవారం చాబోలు గ్రామానికి చెందిన సుధాకర్, భాష్కర్లు హెడ్‌రెగ్యులేటర్ కింది భాగంలోని రెగ్యులేటర్‌కు రెండు వైపుల వుండే మూలల వద్ద వలలు కట్టడంతో వివాదం



చెలరేగింది. దీంతో జాలర్ల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. హెడ్‌రెగ్యులేటర్ గేట్ల వద్ద చేపల వేట విషయంలో ప్రతి యేటా ఘర్షణలకు ఆజ్యం పోస్తున్నప్పటికి అధికారులు ఎవ్వరు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. శ్రీశైలం రిజ్వాయర్‌లో నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. గతంలో ఓ వ్యక్తి గేట్ల వద్ద చేపలు పడుతూ ఎస్ఆర్ఎంసి కాల్వలో పడి గల్ల ంతైన సంఘటనలు లేకపోలేదు. ప్రమాదాలకు నిలయంగా మారిన హెడ్‌రెగ్యులేటర్ గేట్ల వద్ద మత్స్యకారులు చేపలు పడుతున్నప్పటికి నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోకుండా నిద్రావస్థలో జోగుతున్నారనే విమర్శలున్నాయి. ఇప్పటికైన ఇరిగేషన్ శాఖ అధికారులు, పోలీసు అధికారులు స్పందించి హెడ్‌రెగ్యులేటర్ వద్ద పూర్తిగా చేపల వేటను నిషేదించాలని పలువురు కోరుతున్నారు. గత పది సంవత్సరాలుగా అదే ప్రాంతంలో వలలు కట్టుకుని చేపలు పట్టుకుంటూ జీవనం సాగిస్తున్నామని సుధాకర్ తెలిపారు. చాబోలు గ్రామానికి చెందిన వెంకటరమణ, రాజేష్, రంగన్న, నాగేష్, రాజు, మహేష్, రమేష్, పుల్లయ్య, శాలులు దౌర్జనంగా తాను కట్టిన వలను తొలగించారని, అంతే కాకుండా తనపై వారు దాడికి యత్నించారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సుదాకార్ తెలిపారు.

# దేవరగట్టులో హుండీ డబ్బులపై దౌర్జన్యం..

**: హుండీని పగలగొట్టి నగదును ఎత్తుకెళ్లిన నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామస్తులు కొంతమంది**

**హొళగుంద, సెప్టెంబరు 11, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఆలయంలో హుండీ డబ్బులపై తగాదా రాసుకుంది. దేవరగట్టు హుండీ డబ్బులను దేవాలయ చైర్మన్ మా మనిషి అని నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామస్తులు కొంతమంది బుధవారం ఉదయం 8.30గంటల సమయంలో హుండీ పగలగొట్టి నగదును సంచిలో వేసుకుని ఎత్తుకెళ్లారు. వాచ్‌మెన్ వీరేష్ అడ్డుకోగ దేవరగట్టు ఆలయ చైర్మన్ మా మనిషి అని నువ్వు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని వాచ్‌మెన్‌ను బెదిరించి ద్విచక్రవాహనాలపై నగదును ఎత్తుకెళ్లినట్లు వాచ్‌మెన్ తెలిపారు. ఈ విషయమై జిల్లా ఎస్పీ, డిఎస్పీ, సిఐలు విచారించి నగదును ఎత్తుకెళ్లిన వారిని పట్టుకుని హుండీలు డబ్బులను తిరిగి హుండీలో వేయాలని దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంలు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ దేవరగట్టు ఆలయ చైర్మన్‌ను నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామస్తులు నిర్ణయించి వారికి భాద్యతలు అప్పజెప్పాలన్నారు. గత పదేళ్లుగా దేవరగట్టు ఆలయ చైర్మన్‌గా గుమ్మనూరు కుటుంబానికి చెందిన వారు ఉన్నారని తమ మూడు ఊర్లు కలిసి ఎవరిని నిర్ణయిస్తారో వారికి భాద్యతలు అప్పగించాలని సూచించారు. అనంతరం ఆలయంపై ఉన్న మరో హుండీని గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, దేవరగట్టు ఆలయ



చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసుల ఆద్వర్యంలో గ్రామస్తుల మధ్య బహిరంగంగా లెక్కించారు. హుండీని లెక్కించగా రూ.2లక్షల 60వేల నగదు, ఒక బంగారు రింగు, రెండు వెండి చిన్న గుర్రాలు, రెండు జతల వెండి కళ్లు, వెండి చిన్న నాగభరణం, రెండు చిన్న మీసాలు భక్తులు కానుకల రూపంలో సమర్పించినట్లు తెలిపారు. గుమ్మనూరు నారాయణ, సోమప్ప, వీరనాగ, ఈసా, కుమారి, తోక వెంకటేష్, సిద్దప్ప, రాము, ముద్దటమాగి బీరప్ప, కోగిలతోట వెంకటేష్, కెంచప్ప, కుమారి తదితరులు పాల్గొన్నారు.



# రూ.42.500 లు పలికిన వినాయక లడ్డు



**నందికొట్కూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

పట్టణంలో గత అయిదు రోజులుగా విశేష పూజలు అందుకున్న బొజ్జ గణపయ్యలు బుధవారం జూపాడుబంగ్లా కె.సి. కెనాల్ వద్ద నిమజ్జనానికి తరలి వెళ్ళారు. ఈ సంధర్భంగా పలుమండపాలలో వినాయక లడ్డును వేలం పాటలు నిర్వహించారు. పట్టణంలోని సంఘయ్యపేటలో స్వామివారి లడ్డును జైయూత్ ఆధ్వర్యంలో వేలం వేయగా సాపూర్ కార్తీకేయ అనే భక్తుడు రూ.42,500 లకు దక్కించుకున్నాడు, ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు



**కొత్తపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్తః**

మండలంలోని ఎదురుపాడు, దుద్యాల గ్రామాల్లో వినాయక నిమజ్జనం బుధవారం ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి పండుగ నుంచి ఐదు రోజులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం కమిటీ నిర్వాహకులు వినాయకుని లడ్డు వేలం నిర్వహించి వినాయకుని నిమజ్జనం కన్నులపండగగా జరిగింది. వీధుల వెంట వినాయకుడిని ఊరేగించి దుద్యాల గ్రామ వినాయకులను భవనాశిలోను, ఎదురుపాడు వినాయక విగ్రహాలను తిమ్మరాజు కుంట చెరువులో నిమజ్జనం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకునికి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# వరద బాధితులకు అండగా ఉంటాం..!

**- తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, వైకుంఠం జ్యోతి దంపతులు**

**ఆలూరు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త**

విజయవాడ వరద బాధితులకు అండగా ఉంటామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, తెదేపా మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి దంపతులు అన్నారు. బుధవారం విజయవాడలోని సెక్రటరియేట్‌లోని మంత్రి నారా లోకేష్‌ను కలిసి రూ.1లక్ష చెక్కును వరద బాధితులకు విరాళం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపుతో వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. గత వారం రోజులుగా వరద బాధితులు సర్వం కోల్పోయి కొట్టుమిట్టాడుతున్న వారికి సిఎం చంద్రబాబునాయుడు అండగా ఉన్నాడన్నారు. విరాళం అందించినందుకు వైకుంఠం దంపతులను మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు.



# గణనాదా.. ఇక సెలవు..



**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 11, ప్రభాతవార్త**

అందరి విఘ్నాలు తొలగించే వినాయకుడికి ఐదు రోజులపాటు పూజలు చేసిన భక్తులు బుదవారం నిమజ్జనోత్సవాన్ని అత్యంత వేడుకగా నిర్వహించారు. గణపత బప్పా మోరియా..జై బోలో గణేష్ మహారాజ్‌కీ జై అనే నినాదాలతో నందికొట్కూరు పట్టణంలోని పుర వీదులు మారుమోగాయి. నవరాత్రులు విశేష పూజాలు అందుకున్న గణనాదజులు జూపాడుబంగ్లాలోని కెసి వద్ద తరలివచ్చాయి. దారి పొడువునా గణపతి బప్పా మోరియా అంటూ హోరెత్తించారు. డప్పు వాయిద్యాలతో, బాణ సంచా పేలుళ్లతో, చిన్నారులు, మహిళలు, యువకులు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ, న ృత్యాలు చేస్తూ గ్రామోత్సవం నిర్వహించి విగ్రహాలను నిమజ్జానానికి తరలించారు. వినాయక నిమజ్జనం కన్నుల పండవగా సాగింది. చిన్న పెద్ద తేడా లేకుండా పార్వతీ పుత్రుడికి తుది వీడ్కోలు పలికారు. వందలాది మంది భక్తుల కరతళా ధ్వనుల మధ్య విగ్రహాలను కెసి కెనాల్‌లో నిమజ్జనం చేశారు. పట్టణంలో శోభాయాత్ర.. జూపాడుబంగ్లా వద్ద కెజి కెనాల్లో నిమజ్జనం ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సిఐ సుబ్రమణ్యం పర్యవేక్షణలో ఎస్ఐ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఓ నూర్జాహాన్, ఏఎస్ఐ జయంతి, కార్యదర్శి శాంతయ్య, మహిళా పోలీసులు పాల్గొన్నారు.



# ఆత్మకూరు బంగారు షాపుల అసోసియేషన్ ఆధ్వర్యంలో విరాళం

**: ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి రూ.3,01,116 లక్షల చెక్కు అందజేత**

**: వరదబాధితులకు విరాళాలు ఇవ్వడంతో ప్రత్యేకాభినందనలు తెలియజేసిన ఎంఎల్ఏ బుడ్డా**



**ఆత్మకూరు, సెప్టెంబర్11, ప్రభాతవార్త:**

శ్రీశైలం నియోజకవర్గంలో విజయవాడ వరద బాధితులకు విరాళాల సేకరణలో భాగంగా మా వంతు సహాయ, సహకరాలు అందిస్తామంటూ ఆత్మకూరు బంగారు షాపుల అసోసియేషన్ అధ్యక్షులు ఎంప రషీదు ఆధ్వర్యంలో నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి బుదవారం వేల్పనూరు గ్రామంలో రూ.3,01,116లక్షల చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆత్మకూరు బంగారు షాప్‌ల యాజమాన్యలకు ప్రత్యేకాభినందనలు తెలియజేశారు. అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ విజయవాడ ప్రాంతంలో భారీ వర్షాలకు సర్వం కోల్పోయి నిసహాయ స్థితిలో ఉన్న ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం హర్షించదగ విషయమని అన్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఇచ్చిన పిలుపుతో అందరం కలసి కట్టుగా స్వచ్ఛందంగా విరళాలు సేకరించి బంగారు షాపుల యాజమాన్యలు వరద బాధితులకు అండగా నిలిచారని కొనియడారు. పేద ప్రజలకు సహాయం చేయడంలో బంగారు షాపుల యాజమాన్యం అసోసియేషన్ తరపున ప్రత్యేకాభినందనలు తెలియజేశారు. వీరి వెంటా బంగారు షాపుల ఉపాధ్యాక్షులు ఆర్ఎం వలి, కార్యదర్శి సుబానిబాష, ట్రెజరర్ వలిబాష, ఎగ్జిక్యూటివ్ మెంబరు శేషపాణి, శివపురం తబ్రేష్, వెంకటేష్, ప్రవీన్‌కుమార్, షఫి, అస్లం, సుభాని, జబివుల్లా, వేణుగోపాల్, ఖాదర్‌బాష, సాహెబ్‌బాష, మహ్బెతుల్లా, నజీర్ అహ్మద్, తదితరులు పాల్గోన్నారు.

# బాదితులకు ప్రభుత్వం నుండి సహాయం వెంటనే ఇవ్వండి : భూమా అఖిలప్రియ

**నంద్యాల, సెప్టెంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి**

వరదలో నష్ట పోయిన వరద బాదితుకలు ప్రభుత్వం నుండి వెంటనే నష్ట పరిహారము అందించే ఏర్పాట్లు చేయాలని అళ్లగడ్డ శసన సభ్యులు భూమా అఖిల ప్రియన మంత్రి నారాలోకేష్‌ను కోరారు. వరద బాదితుల కోసం అఖిల ప్రియకు కేటాయించిన విజయవాడలో 47వ డివిజన్ అమె సుడిగాలి పర్యట చేశారు. ఇంటింటిక వెళ్లి బాదితులతో మాట్లాడి వారి సాదక బాదలను విని అర్థము చేసుకుని వారి తరుపున ఐడి మంత్రి లోకేష్‌కు నివేదిక అదించారు. ఈసందర్బముగా అమె లోకేష్‌తో మాట్లాడుతూ అక్కడ రేషన్ పంపినీ చేయడము జరిగిందని అలాగే వారిని అదుకోవాలని కోరారు. 47వ డివిజసన్‌లో వరద వల్ల కొంత మంది తమ దుఖాణాలు మరియు సామగ్రిని కోల్పయారని బారీ వరద నీటి కారణంగా కుటుంబాలు తమ ఇంటి అవసరాలు, గృహోపకరాలు కోల్పయారని తెలిపారు. అలాగ నష్ట పోయిన 66మంది బాదితుల జబితాను ఐటి మంత్రి లోకేష్‌కు అఖిలప్రియ అందించారు. వారిక ప్రభుత్వ పక్షం నుండి అవసరమైన సహాయం వెంటనే అంద చేయాల్సిన అవసరము ఉందని చెప్పారు. అలాగే అళ్లగడ్డంలోని డిగ్రీ కాలేజిలో ఇటీవలే తనికీలు చేవామని కాలేజిలో ఎటువంటి మౌలిక వసతులు లేవని అక్కడున్న ప్రిన్సుపాల్ ఇవేవి పట్టించుకోలేదని మంత్రి దృష్టికి తెచ్చారు. దీనికి స్పందించిన మంత్రి వెంటనే అక్కడున్న కాలేజి రూపులేకలు మార్పు చేస్తామని హామీ ఇచ్చారు. ఐటి మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ కష్టపడి వరద బాదితులకు అండిగా నిలిచి అఖిలప్రియను అబినందించారు.



# బనగానపల్లెలో అత్యంత వైభవంగా.. గణేష్ శోభయాత్ర

- వాడవాడలా జనసంద్రంగా మారిన బనగానపల్లె
- బాణసంచా పేలుస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమాలతో గణేష్ ఊరేగింపు
- గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పెట్రోల్‌బంకు కూడలి వద్ద అల్పహారం వితరణ





**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్11, ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణంలో ఐదు రోజులపాటు విశేష పూజలను అందుకున్న గణనాధుల నిమజ్జన శోభయాత్ర అత్యంత వైభవంగా కొనసాగింది. ఈ మేరకు బుధవారం ఐదవ రోజు కావడంతో పట్టణంలోని వాడవాడలా వెలసిన గణనాధులను ఆయా మండపాల నిర్వాహకులు ఒక ప్రత్యేక వాహనంలో స్వామివారిని కూర్చుండజేసి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వారు ఏర్పాటు చేసిన అన్నదాన వితరణ గావించారు. అనంతరం మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో గణపతుల ఊరేగింపు కార్యక్రమాన్ని బాణసంచా పేలుస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమాలతో శోభయాత్రను కొనసాగించారు. ఈ మేరకు పట్టణ పురవీధుల్లో గణేష్ శోభయాత్ర కన్నులపండువగా జరిగింది. ఈ శోభయాత్రలో యువకులే కాకుండా మహిళలు సైతం వారి ఆనందాన్ని పంచుకున్నారు. ముందుగా గణేష్ ఊరేగింపు ఆయా మండపాల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు నృత్యాలు, డీజేలతో కొనసాగిస్తూ పాతబస్టాండ్ మీదుగా ఆస్థానం రోడ్డు నుంచి పెట్రోల్‌బంకు ప్రధాన కూడలి వరకు చేరుకున్నారు. అక్కడ మండల కేంద్ర గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అల్పహారం ఏర్పాటు చేశారు. అలాగే స్థానిక నెహ్రూ విద్యా సంస్థల అధినేత కోడూరు హరినాథరెడ్డి మజ్ ్జగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కమిటీ వారి సహకారంతో అక్కడే మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. దీంతో పెట్రోల్‌బంకు కూడలి వరకు చేరుకున్న భక్తులతోపాటు వాహనదారులు, పాదచారులు అల్పహారాన్ని స్వీకరించారు. అవసరమైన వారు మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకున్నారు. తదనంతరం పెట్రోల్‌బంకు కూడలి నుంచి జీఎం టాకీస్ మీదుగా కైప చెరువు వద్దకు గణేష్ శోభయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ మండల కేంద్ర కమిటీ గౌరవ సలహాదారులు టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ ఈ గణేష్ ఉత్సవాలను రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సహకారంతో, ప్రజలు, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, పోలీస్ సిబ్బంది వల్లనే విజయవంతం చేయగలిగామన్నారు. ఈ ఉత్సవాల్లో ఎలాంటి అపశృతులు జరగకుండా తాము ఎప్పటికప్పుడు అన్ని మండపాల వద్ద పర్యటించడం జరిగిందన్నారు. అలాగే అన్ని మండపాల నిర్వాహకులకు పోలీసుల సూచనలు పాటించాలని తెలియజేశామన్నారు. దీనిలో పోలీసుల సహకారం ఎంతో ఉందన్నారు. ఈ శోభయాత్ర నిర్వహించే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బనగానపల్లె అర్బన్ సీఐ కృష్ణయ్య యాదవ్ చొరవతో పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు చేపట్టడం జరిగిందని తద్వారా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదన్నారు. గణేష్ ఉత్సవాలను విజయవంతం కావడానికి సహకరించిన పోలీసులు, ప్రభుత్వాధికారులు, మండపాల నిర్వాహకులకు, ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అల్పహారాన్ని టంగుటూరి శీనయ్య, సీఐ కృష్ణయ్య యాదవ్ భక్తులకు వడ్డించారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో చిన్న పిల్లలు పాల్గొనకూడదని, చిన్నపిల్లలను జీఎం టాకీస్ వద్దనే మండపాల నిర్వాహకులను వారి వారి వాహనాల నుంచి కిందికి దింపి ఇంటికి పంపాలన్నారు. తదనంతరం కైప చెరువులో గణనాధులను కైప చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల గణేష్ కేంద్ర కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి, టీచర్ నాగరాజు, లాయర్ నాగేంద్రారెడ్డి, ఎర్రబోలు శరత్ కుమార్‌రెడ్డి, జనసేన భాస్కర్, వంకదార ప్రసాద్, జోలాపురం తలారి తిరుమలయ్య, తలారి హరి, యనకండ్ల ఖాదర్, కోడి నాగేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆసక్తికరంగా లడ్డు వేలం పాట..

**నంద్యాల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

నంద్యాల పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ ఎం.ఐ.జి.-2 సమీపంలోని గుడ్ షెఫర్డ్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద లడ్డు వేలం పాట పోటాపోటీగా సాగింది. సుమారు వంద మంది వేలం పాటలో పాల్గొన్నారు. ఈ క్రమంలో విక్రమ్ ధరణీ లు అత్యధికంగా రూ.90 వేలకు పాటపాడి లడ్డును దక్కించుకున్నారు. దీంతో కమిటీ సభ్యులు వారివురికి లడ్డును అందజేశారు. ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాలు 16వ వార్షికోత్సవం కావడంతో 16 కేజీల లడ్డును ఏర్పాటు చేసి వేలం పాట నిర్వహించారు. ప్రతి ఏడాది అత్యంత వైభవంగా ఇక్కడ



ఉత్సవాలను కమిటీ నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. దీంతో ప్రజల నుంచి పెద్ద ఎత్తున అపూర్వ స్పందన లభిస్తుంది. గత ఐదు రోజుల నుంచి పట్టణంలోని ప్రజలు ఇక్కడ ఏర్పాటు చేసిన వినాయకుని మండపం మండపం వద్దకు వచ్చి పూజలు నిర్వహించారు. నిమజ్జనం వేడుకల్లో భాగంగా చివరి రోజైన బుధవారం బుధవారం కమిటీ సభ్యులు అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీంతో సుమారు 1600 మంది ప్రజలు భక్తులు తరలివచ్చి భోజనాలు చేశారు. అనంతరం సాయంత్రం నిమజ్జనం వేడుకలను కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బుసిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, వేంకటేశ్వర్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, రమణారెడ్డి, వాసుమోహన్‌రెడ్డి, బాలసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు